ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ జూన్ నెల 22-వ తేదీ, ఆదివారము

కథానిక

స్థిరపడిన సంబంధం

శ్రీ రావికొండలరావు

పార్వతి పెళ్ళి విషయంలో వెంకట్రామయ్యగారు చూపిన సంబంధం అంటూలేదు కొన్ని తనకి నచ్చలేదు. బాలాజాటిని కామేశ్వరమ్మగారు తోడి పుచ్చుకూ కొచ్చింది కామేశ్వరమ్మగారికి ఈ విషయంలో 'పెద్దపిచ్చి' పున్నట్టు కనబడుతుంది అల్లుడు రూపవంతుడై వుండాలి తల్లి దండ్రి వుండాలి-వాళ్లూ చిన్నవాళ్లై వుండాలి-అల్లుడు కనీసం బి యే పాసు అయి వుండాలి-ఇన్ని వుంటూ కట్నం తక్కువ పుచ్చుకోవాలి-అని అవిడ మరకులు పెట్టింది ఇవి వెంకట్రామయ్యకి నచ్చలేదు "మొగాడి కందం ఎట్లా వొస్తుందీ? నీ తలకాయ - అందచందా లంటే చదువుకోసు - చదువుంటే కట్నానికి పెట్టి కొనేటట్లూ - నాకు నీ సంగతేమో నువ్వేదో నీ కూతురి జాగోసులు చూపాలనుకుంటున్నావు కాలోలం పార్వతి నీ కెంత కూతురో నాకూ అంతే కూతురు. బిడ్డా నేనేం అందంగా వున్నానని పన్ను కట్టుకున్నావ్? నేను కనీసం ఇంటర్మీడియేటన్నా కాదు" అంటూ భార్యతో వాదించేవాడు

"మీ సంగతి కాదు నేను కోరేది నా పార్వతి విషయం" అనేది కామేశ్వరమ్మ వూరుకోకపోతే వూరుకోనేదే కాని అవిడ తిను కోరిన బాడొచ్చే వరకూ పెళ్లి ప్రయత్నం తలపెట్టనే అంది

పార్వతికి- పద్నాలుగోళ్లు కొచ్చిన వగ్గర్నుంచీ వెంకట్రామయ్య సంబంధాలకోసం తిరగటం మొదలెట్టాడు తనకి తెలిసివున్నవాళ్లందర్నీ కోగటా చేశాడు పురోహితులకి చెప్పి చూశాడు, బంధువుల్లో బతికొచ్చిన మొత్తం మీద బాలా కష్టపడ్డాడు బతే కష్టానికి తగ్గట్టు కుర్రాళ్లు కనబడలేదు వారు కాని వాళ్లు ఏకోవిధంగా నచ్చనివాళ్ళయ్యేవారు కనీసం తనకి నచ్చినా-అంటే బలవంతాన నచ్చజెప్పకున్నా-కామేశ్వరమ్మకి అసలు నచ్చటంలేదు వి. యే వాళ్లొచ్చారంటే కట్నం కట్నానికి జేబులోకంలోకి పోయి కూచు నేవారు స్కూల్ ఫయినల్ బాడొస్తే ఆస్తి

పాస్తులు వుండవో, కుర్రాడు బాగావుండబోరిగేది ఏదోవిధంగా చదరయినని పిదరటం లేదు ఆఖరికి వెంకట్రామయ్య విసుగెత్తి ఎవరికో కొడికి పెయ్యటానికి నిశ్చయం చేసుకొన్నాడు.

"దీని దుంపతెగ-భూలోకం అంతా గాలించినా వొక్కడూ దొరక్కపోతే-" అన్నాడు వొకరాత్రి కామేశ్వరమ్మతో

"మీరుయురీసండీ-అందరూ బాళ్ళ పిల్లలకి కావలసినవాళ్ళని తెచ్చుకుని చక్కగా చేసుకుంటూవుంటే మీరు భూలోకం అంతా తిరిగినా దొరకలేదనే చెప్తారు"

"నేనేం అబద్ధాలకోర వనుకుంటున్నావా? ఎంత తిరిగి ఎన్ని చూశానో నీకేమన్నా తెలుసునా? పాండవకోటి-మనతో సరితూగ కలవాడు దొరకటం లేదు వియ్యానికి సమర్థుడు లేకపోతే రాజీపడు వియ్యానికి చెప్పాలంటే ఆజకమహారాజుకి ఆ దశరథమహారాజుకి చెల్లు!"

"మరి నిన్నటిసంబంధం ఏమైందీ?"

"ఏడిసినట్టేవుంది కుర్రాడువుద్యోగి కెలకి నూటికిపైగా ఆర్జిస్తాడు తల్లిదండ్రులకి ఇదువందల రూపాయల ఆఫీసు కాకోలట! అంతే అందం లేనివాడుకాడు నువ్వు చెప్పినట్టు అయితే ఆస్తులేవీ? రామరామా! పెంటుభూమిగాని, ఒక స్వంతిపాక గానిలేవు ఏమంటే తండ్రి పంపాయించి వుంచలేడుట తండ్రిలేదులే-బినా కుర్రాడు మహాగర్వంగా కనిపించాడు" కామేశ్వరమ్మగారు నోరు విప్పలేదు

"బినా ఎవడికో వొకడికి కట్టి పారెయ్యాలిగాని-లేకపోతే ఈ ఎండచేసుకుని ఎత్తుగా దువ్వి వొచ్చాడు కాలికి జోడులేదు

వెంకట్రామయ్య ఎదురుగా వెళ్ళి ఇద్దర్నీ తీసుకొచ్చి కుర్చీలలో కూచోపెట్టాడు మర్యాదాబాగానే జరిగింది ఇంటిలో పార్వతిని తీసుకొచ్చి చూపెట్టారు వెంకటేశ్వర్లు చూసి వూరుకున్నాడు అతని దృష్టిలో పార్వతి 'అందమయినది' గా గాని అనాకారిగా గాని కనపడలేదు 'సాంసారిక పక్షంలోవుంది' అనుకున్నాడు

"అమ్మాయి పాడుతుందా?" అన్నాడు వెంకటేశ్వర్ల పినతండ్రి

"పాడుతుంది ఏకోలంగీతం నేర్చిరికపలేదు సుమండీ! కావలసినన్ని సినిమా పాటలు పాడుకుంటుంది" అన్నాడు వెంకట్రామయ్య

"ఈ కాలంలో కావల్సినపనేగా అది" అన్నాడు వెంకటేశ్వర్ల పినతండ్రి పవ్వుతూ ఈ మాటకి వెంకటేశ్వర్ల దగ్గిర్నుంచి అందరూ వోపారి నవ్వారు పార్వతి కూడా మనస్సులో నవ్వుకుని వుంటుంది

"ఒకో వొకపాట పాడవే పార్వతీ" అన్నాడు కామేశ్వరమ్మ

పార్వతి పాడలేదు

"కానీ అమ్మా-నీకేసి బిళ్ళాలి చేశ వుత్తున్నది" అన్నాడు వెంకటేశ్వర్ల పినతండ్రి

"అబ్బెబ్బే-మాకు చేతేదీ! ఏదో అమ్మాయిని కొద్దిసేపు చూసి పోదామని-" వెంకటేశ్వర్ల పినతండ్రి మంచివాడల్లే కనిపించాడు ఈ సంబంధం జరగటానికి రాద్ధాంతాలు అవసరం అనుకున్నాడు వెంకట్రామయ్య ఆఖరికి

పార్వతి వొకపాట పాడింది అదివొక సినిమాపాట సినిమాపాటలు వెంకటేశ్వర్ల ఎవతండ్రికి నచ్చనట్టే వుంటాయి ఎంతబాగున్నా అంటేకి అయిన వినేసి కేవలం పూరుకున్నాడు వెంకటేశ్వరుమాత్రం పూరుకోలేదు పాట బలేగానే "ఫర్వాలేదు పాట బాగా లేకపోయినా పాటపాడటంలో చాలా తియ్యదనంవుంది గాత్రం కమ్మగా వుంది పైకెత్తి పాడితలసినవొచ్చినపుడు 'హాయి' అనిపిస్తోంది ఇదంతా నేను ఎట్లా చెప్పగల్గుతున్నానంటే నేను పాటబాగాన్నే కాబట్టి" అన్నాడు వెంకటేశ్వర్లు

"మావాడు హార్మోనీకూడా కొడతాడు అప్పుడు బాయిస్తాడు' అన్నాడు అతని పినతండ్రి

"బాగా నేవుంది" వెంకట్రామయ్యగారికి అంతకన్న ఏ విధంగా అనటమో తెలియలేదు ఆయన మొగాడు పాడటం అరటే అంతి ఇష్టపడేడు 'మొగాడికి పాటేమిటి అనుకుంటాడు

వెంకటేశ్వర్లకి పిల్ల నచ్చటంకాక ముఖ్యంగా ఎల్లపాట, దానికి మించి గొంతుకా నచ్చాయి ఈ అమ్మాయికి జాలగ చక్కని పాటలు నేర్చి రికార్డులు ఇప్పించటమో, సినిమాల్లో పేరాలు పాడించటమో చెయ్యాలని వెంటనే వూహించాడు

వెంకటేశ్వర్లూ పినతండ్రీ వెళ్లేముందు బయటికి వొచ్చి వెంకట్రామయ్యగారితో "జాలనేపు మాట్లాడాడు అదంతా పెళ్లి విషయమే కట్నం సరించికూడా అనుకున్నారు వెంకటేశ్వర్లు చక్కనే వున్నాడు కాబట్టి కట్నానికి పేచీలు జరగలేదు వాళ్లని పంపి వెంకట్రామయ్య ఇంట్లో కొచ్చి కూచ "ఏమంటారండీ?" అన్నది కామేశ్వరమ్మ

"ఏమంటారూ? అన్నీ బాగున్నై, సంబంధం కుదిరినట్టే దగ్గిర్లో దూసి ముహూర్తం పెట్టటానికి ఏర్పాట్లు చెయ్యమన్నాడు పాపుమంతరావు గారు"

"మనుమంతరావుగారంటే పెళ్ళి కొడుకు ఎవతండ్రిగా!"

"అవును'

ఈ సంబంధం వెంకట్రామయ్యకి నచ్చింది నచ్చకపోయినా చేసేస్తానన్నే పట్టుపట్టాడు "ఇది స్థిరపడ్డది—మరి మార్చుకోడు" అన్నాడుకూడా, కాని కామేశ్వరమ్మకి బాగాలేదు ఈ సంబంధం గురించి ఆవిడ అనేక మాటలు విసిరింది కుర్రాడు వెర్రిబాగులాడాడని ఏమంటే అంతవరకూ ఏమీ మాట్లాడక పాటవినగానే అన్న ఆ మాటలేవీ బాగులేదంది తెలివితేటలుండి, మర్యాదా మన్నాన తెలిసి వున్నవాడల్లేలేడంది ముఖ్యంగా చూట్టానికి మొటుగా కనపడ్డాడ నీ అన్నది

"నీమొహం- నీకు అంతే తెలుసు నిత్యపంచాంగి కుర్రాణ్ణి తీసుకొస్తే ఏదో వొకలంక వుందనే అంటావు ఇంతకంటే మన్నధుల్ని ఎక్కడ తెచ్చి పేస్తావోచెయ్యి!"

"పోనీండి అందంకూట అట్లా వుంచండి కుర్రాడు బాగా చదవట" అన్నది ఈ మాటకి వెంకట్రామయ్య మండిపడ్డాడు

"చదవటేమిటే నీబొంద? ఇంత చదవటయితే స్కూలు ఫయినల్ ఎట్లా పాసవ కగల్గుతున్నాడు? ఆస్తి అంటూ వున్నప్పుడు ఇవన్నీ ఇంకా ఎందుకంటాను"

"ఆస్తి వుందో లేదో మనకెం మూలా?"

"మాకాను కాయితా లున్నాయిగా-బినా పెద్దమనిషి తిరహాగా వుంటేచాళ్ళ కుటుంబంగాని అల్లరి చిల్లరి కుటుంబంకాదు ఇది భాయం చేసేనాను-అంతే! అనేసి వెంకట్రామయ్య విధిగదిలోకి పోయాడు

కామేశ్వరమ్మగారికి ఈ సంబంధం మీద మక్కువలేదు ఈ 'బెర్రిబిడబని పార్వతికి కడితే ఆ చిన్నదాన్ని గోతిలో తింపటమే అనుకున్నది కోపంలో వెంకటేశ్వర్లు 'అమిరాడు' అనుకుంటున్నాడు గాని పార్వతిమంచు పిడు దమ్మతికి దనికాదు కాని అందానికి తగినవాడు కాడు కామేశ్వరమ్మగారికి కొక్కర్తే కూతురు ఆ కూతురికి అతి వైభవంగా పెళ్ళిచేసి పార్వతిని సుఖపెట్టాలని అనుకున్నది

కాలుగు రోజుల్నాటికి హనుమంతరావుగారు పెళ్ళికి సిద్ధంగా వున్నట్టు వుత్తరం రాశాడు ఈ వుత్తరం చూశాక కామేశ్వరమ్మగారు ఒక్కదాని మొత్తుకుంది

వెంకట్రామయ్యగారు పట్టుదల గల మనిషి ఇంతకంటే తగిన సంబంధం తనకి దొరకదని వెంకటేశ్వర్లు తనకి అల్లుడుగా తగాడని ఆయన భావించాడు

దగ్గిర్లో ముహూర్తం నిశ్చయించి వైభవంగా పార్వతికి పెళ్ళి చేసేశాడు వెంకట్రామయ్య కూతురు పెళ్ళి బాగా పోవటంతో ఆయనకి సంతృప్తిగాకుండా పోయింది పెళ్ళిలో బినా అల్లుడు ఏ విషయానికీ చీపిట్టలేదు హనుమంతరావుగారు ఎంతో పెద్దమనిషి తరహాగా ప్రవర్తించి ఆ పెళ్లి దివ్యంగా జరపించాడు!

పెళ్ళయిన తర్వాత వెంకటేశ్వర్లు అత్తవారింట్లోనే గడుపుతున్నాడు

(ర-వ పేజీ చూడండు)

హరిజన సంరక్షణ

[డాక్టర్ యం వి కృష్ణరావుగారు]

హరిజన విద్యాశాఖామాత్యులు

మన స్వతంత్ర భారతదేశ సుస్థిర స్థాపనలో అతి ముఖ్యమైన విషయం హరిజన సంరక్షణం ఒక దేశపు ప్రజానీకంలో కటిక దరిద్రులైనవారు సైతము ఏ విధముగా సంరక్షింపబడుతున్నారో జానివి బట్టి ఆ దేశపు నాగరికత నిర్ణయింపవచ్చు మన సంఘంలోని అన్ని తరగతులవారి సమిష్టి బలమే మన సంఘపుబలము గొలుసులో యే ఒక్క భాగం బలహీనంగా వున్నా గొలుసంతా కూడా బలహీనమైనదే అని మరపెన్నటికీ మరవరాదు ఒకానొకప్పుడు అస్పృశ్యులు అని పిలువబడుతూ, స్వతంత్ర భారతి భాగ్యవిధాతి అయిన మహాత్ముని ఉద్బోధనలవల్ల హరిజనులని వ్యవహరింపబడుతూ వున్న పౌరులు ఒక మద్రాసు రాజధానిలో మాత్రం 80 లక్షలమంది వున్నారు అనగా వీరు మన రాజధాని మొత్తపు జనాభాలో ఇంచుమించు 6 వంతు అన్నమాట వీరు అందరూ కూడా పట్టరిత్యా అన్ని హక్కులూ కల భారతీయ పౌరులే ఇతర పౌరులందరూ అనుభవించే హక్కులన్నీ వీరందరూ కూడా తప్పక అనుభవింపవలసినవే యీ హక్కులను వారికి సంక్రమింప చేయడమే కాకుండా వారిని వారు ఎటువంటి ఆటంకము లేకుండా అనుభవించడానికి అన్ని విధాలా తోడ్పడడం మన అందరి విధి

హరిజన సంరక్షణ విషయంలో భారతదేశానికంతా త్రోవజూపినది మన రాజధానే అని పగర్వముగా చెప్పవచ్చును నేటి నూతన భారత రాజ్యాంగ విధానము సర్వసమాన హక్కులను ప్రసాదించి దేశ సాంఘిక విఘటనులోంచి అస్పృశ్యతి అన్న మాటను పూర్తిగా తొలగించి వేసిన మాట వాస్తవము కాని యిప్పటికి 14 ఏళ్ళ క్రితము అనగా 1938 సంవత్సరములో యిప్పుడు మన రాజధాని ముఖ్యమంత్రిగా వున్న రాజాజీ త్రోవచూపగా పవిత్రమైన మధురమీనాక్షి దేవాలయంలో హరిజనులకు దేవాలయ ప్రవేశం లభించి వారు తోడి మానవులుగా పరిగణింపబడిరి దేవాలయ ప్రవేశానంతరము, సాంఘిక విచక్షణలను రద్దుచేసే శాసనము, అనులలో కచ్చినపిదప సాంఘికంగా హరిజనులకు సర్వతోముఖ సౌభాగ్యానికి ఎటువంటి నిరోధమూ లేకుండా చేయడానికి మార్గము కలిగినది అనులలో కచ్చిన యీ శాసనములను నిండు మనసుతో జనులందరు ఆచరణలో పెట్టి నప్పుడే మనము మనశ్శాంతి నిర్వహించినవారమగుదుము

మన రాజధానిలో హరిజన సంరక్షణను ప్రభుత్వరీత్యా జరిగే తోడ్పాటును కొన్ని ముఖ్యాంశములుగా పరిశీలింపవచ్చును ఇవి యెనుంచే విద్యా సౌకర్యములు, ఇండ్లనివతి, ఆరోగ్యరక్షణ దేవాలయ ప్రవేశములనే శాసనములను అనులజరుపుట—ఇవి ప్రభుత్వ కార్యక్రమములో ని ముఖ్యాంశములు మొదటి అంశమైన విద్యాసౌకర్యవిషయంలో, యిప్పటి యేళ్ళాటు ప్రకారము రాజధానిలోని యావత్తు విద్యాధికారము హరిజనోద్ధరణ యీ రెండూ కూడా ఒకేమంత్రి పర్యవేక్షణ క్రింద వుండడం అన్ని విధాలా సమంజసము దేశములో అన్ని తరగతులవారికి విద్య అవశ్యకమైనదైనా, ప్రస్తుతము హరిజనులనబడే వారిలో అబ్బాలగోపాలమునకు సక్రమమైనవిద్య లభించేటట్లు చూడగలిగితే హరిజనోద్ధరణకు కాలవరకు తోవ్వడి పట్టనవసరము నిమ్నజాతులుగా వున్న వారిని యితర తరగతులతో సమానమైన స్థితికి తెచ్చుటకు అతి విలువగల సాధనము సక్రమ విద్యావిధానము అంటు కలదనే, నేడు, ప్రభుత్వము హరిజనులతో విద్యావికాసము అతి ముఖ్యాంశముగా పరిగణిస్తున్నారు ఈసందర్భంలో, హరిజనులకు విద్య నేర్పే విషయంలో మన రాజధానిలో ఖర్చుయేమాత్రమురించి వివరములు తెలిస్తే ప్రభుత్వ ఆశయమును గురించిన పరిపూర్ణ అభిప్రాయము నేర్పవచ్చు క్రిందటి సంవత్సరము రాజధానిలో విద్యావ్యాప్తకం నిమిత్తం 16 లక్షల రూపాయలు కేటాయించడమైనది రాగల సంవత్సరాలకి, ఈ మొత్తమునకు మరి రెండు లక్షలు తోడ్మితే వేలు చేర్చడమైనది రాజధానిలో తగినన్ని పాఠశాలలను నిర్మించి వారిని సక్రమముగా నడుపుతూండడమే కాక, కొందరికి చదువుకొనుటకు మాత్రము ఉపకార వేతనమిస్తూ మరికొందరికి వారివారి పరిస్థితులప్రకారం వసతి భోజనము ఏర్పాట్లకుకూడా ధనసహాయము జరుగుచున్నది హరిజన సంరక్షణ శాఖవారి యాజమాన్యమున నడుస్తున్న పాఠశాలలో హరిజన బాలబాలికలకు మధ్యాహ్న భోజనములు యేర్పాటు అయులలో వున్నది అంతే కాకుండా కొన్ని కొన్ని హరిజన విద్యార్థి వసతిగృహములకు ఆయా అవసరములనుబట్టి ప్రభుత్వము ధనసహాయము చేయుచున్నారు వృత్తి విద్యలను నేర్పే పాఠశాలకు ప్రత్యేక ధనసహాయము జరుగుచున్నది ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం విరివిగా ధనసహాయము చేయుచున్నది బాలలను, బదు ఏళ్ళ క్రితము ఈ విషయములలో ప్రభుత్వం చేసిన వ్యయము యిపుడు చేస్తున్న వ్యయంతో పోల్చి చూస్తే ప్రభుత్వ కృషినిసూర్యి కాంతి అభిప్రాయ మేర్పడగలదు 47-48 సం వత్సరంలో సుమారు 9 వేల మంది విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, స్టయిపెండ్సు నిమిత్తము 3 లక్షల రూపాయలకు పైగా ఖర్చైనది సుమారు వేయి పాఠశాలలోని విద్యార్థుల మధ్యాహ్న భోజనం నిమిత్తం ఇంచుమించు 11 లక్షల రూపాయలు ఖర్చయినది ఈ సంవత్సరము వేలమంది విద్యార్థులకు యిచ్చిన స్కాలర్ షిప్‌లు, స్టయిపెండ్ లు నిలువ 9 లక్షలకు మించినది సుమారు 14 వందల పాఠశాలలోని హరిజన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు 15 లక్షల రూపాయలు ఖర్చయినది

ఈనడుపాయములుండగా ప్రాథమిక పాఠశాలలోను, ఉన్నత పాఠశాలలోను, కళాశాలలోను చదువు పూర్తి చేసిన హరిజన విద్యార్థులు జీతముకట్టనక్కరలేదు ఇందునిమిత్తము ప్రభుత్వం విద్యాసంస్థలకు తగిన ధనసహాయం జరుగుచున్నది. సక్రమ విద్యావిధానం వల్ల కలిగే అనుకూలతల మేలు గురించి యిచ్చ అనిష్టపరింపు అవసరముండదు ఈ విధంగా హరిజన బాల బాలికలు, యువతీ యువకులు మంచి అలవాట్లను అలవరచుకొని మానసిక వికాసమును పొందిన పుమ్మట పరందరు ఉత్తమ పౌరులుగా జీవనమునకై శక్తివంచనలేక తోడ్పడగలరనుటకు ఎటువంటి సందేహము లేదు

ఇక ఇంటి వసతి సౌకర్యము గురించి యుద్ధానంతర ప్రధాన సమస్యగా ఏర్పడిన యింటి వసతుల ఏర్పాటు లన్నీ పర్యవేక్షణ వారిని మిక్కిలి బాధిస్తూ వున్నా ముఖ్యంగా హరిజనులకు తగిన యింటి వసతులు ఏర్పరిచే విషయంలో విధ్యుక్తధర్మముగా కృషి చేయవలసినబాధ్యత ప్రభుత్వంపైన వున్నది అందుకని పలు ప్రాంతాలలోను, పల్లె సీమలలో సహకార సంఘాల ప్రతిపత్తి అందుకోగల అవకాశమున్న ప్రతిచోట హరిజనవాసము కొరకు స్థలములను ప్రత్యేకించుటకు ఏర్పాట్లు జరిగినవి. జరుగుతున్నవి పల్లెసీమలలో యింటి వసతి యిండ్లు లేని వారి నిమిత్తము ప్రభుత్వం స్థలములను పెల యిచ్చి కొనవారి నిమిత్తం వినియోగిస్తున్నారు కొన్ని కొన్ని ప్రదేశములలో తరతరాలుగా వున్న సూదెములు క్రిక్కిరిసి పోవుటవల్ల చుట్టూవుండే ప్రదేశము మురికి కూపమగుటవల్ల గూడెము మారాలసి యోగ్యమగాని పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రభుత్వము నివాసయోగ్యమైన వేరు ప్రదేశములను సంపాదించి హరిజనులకు యిచ్చుచున్నారు ఈ విధంగా సౌమ్యమైచ్చి కొనిన స్థలము అభిరుచి పూర్వము యిండ్లు యేర్పరచుకొన్నవారి వద్దనుండి, యేటేటా కొంచెము సొమ్ము చొప్పున తీరిక వసూలు చేయబడుచుండెను కాని యిప్పుడు, సాధ్యమైనంతవరకు, యీ విధంగా సొమ్ము వసూలు చేయకపోవల్లను ప్రదేశములలో వారికి ఒక్కొక్క ఇంటికి చూడు చెంట్లసెల మెరక ప్రదేశములలో వారికి ఒక్కొక్క ఇంటికి అయిదు చెంట్లసెల ఉచితంగా యిచ్చే యేర్పాటు అయులలో వచ్చినవి పేద ధనవంతులైనవారు మాత్రం ఆ స్థలములకు వెల చెల్లించెదరు

పట్టా ప్రదేశములలో, హరిజన నివాసమునకు కేటాయించిన వసతి స్థలములు ప్రభుత్వం కొనవలసివస్తే ఆ వలయిండుకట్టుకొనే జాగా భరించెదరు 1948-49 సంవత్సరములో, యిండ్లు కట్టుకొనే నిమిత్తం హరిజనులకు 55 స్థలములను ప్రభుత్వం మంజూరుచేసింది క్రిందటి సంవత్సరములో మంజూరైన స్థలముల సంఖ్య సుమారు 6 వేలు ఇది కాక 1949-50 సంవత్సరములో సుమారు 81 వేల రూపాయల కిమ్మత్తుగల 8 వందల నివేశన స్థలములను ప్రభుత్వమువారు కొని హరిజనులకిచ్చిరి. క్రిందటి సంవత్సరములో సుమారు 3 లక్షల 88 వేల రూపాయల కిమ్మత్తుగల 3,500 నివేశన స్థలాలను ప్రభుత్వమువారు హరిజనులకు కొనియిచ్చిరి

ప్రజలకు అన్ని సౌకర్యములను యేర్పరచు నిమిత్తము ప్రభుత్వము కార్పొరేషన్ కాలేజిని బట్టి ఎంత చేసినా చేయవచ్చును కాని, యింత వరకు చెప్పిన సంఖ్యలనుబట్టి, యీ

(ర-వ పేజీ చూడండు)

ప్రాచీన భారతదేశంలో నగర నిర్మాణము

శ్రీ బి యన్ శర్మ

ప్రపంచమునందే 20 వశతాబ్దములో అమెరికా, ఇంగ్లాండు మొదలగు పాశ్చాత్య ఖండముల ప్రజలకు సుసంస్కృతులుగా చెప్పకొనబడుచున్నారు ఏ విషయమున ఏ విధమున సుసంస్కృతులకు నడి తర్చనియాంశము గాదు చక్కని సంస్కారమునకు, ఉన్నత విధానమునకు ముదామ పట్టాకహించినటుల క్షుణ్ణపరింపబడు యీ ప్రజల జీవయాత్రి విధానముల పరిశీలించి చూచిన, ప్రాచీన భారతీయుల జీవితోన్నత్యమున శేర్పడి యుండిన సత్సాధనములు గానీ, వారి విలాస వైభవములు కుందిన ఆనవకాశములందు సహజప్రాంతమైనవి పీరియందు గోచరింపకుండునటుల నిర్వివాదాంశము ఇంతేగాదు ఈ పథకముపీరికగోచరము, ఆ సౌకర్యములు పీరికి దుర్లభములు

బాణుని 'కాదంబరి' యందుగానీ, 'మాలతీమాధవము' నకు అభిజ్ఞాన శాకుంతలము నందు వర్ణింపబడిన ఆశ్రమనీయసౌధములు ప్యారిస్ నగరపు అపరరంగశాలామర్మములు పశాధిపింపజేయు సౌందర్య ప్రసాధనములు విపరణములు కవికల్పనా చాతుర్యములు గాజాలవు

బౌద్ధయుగ [illegible] విశాల రాజమార్గములు, [illegible] సుసంస్కృత వనములు, [illegible] స్థానములు, భవ్య జలాశయ [illegible] రాశియలంకృతరాజ భవన [illegible] దేవతా మందిరములు- వీని వర్ణనలు కట్టెదుట సాక్షాత్కారములగ బయలుచుండుటచే, వాని దివ్య సందర్శనములకు హృదయము ప్రాచీనయుగమునందు భ్రమణ మొనరించుట కౌతుకంగ పడుచుండుట దసికిరుజులకు సువిదితము వాల్మీకి మహర్షి వర్ణించిన పాంశేషనగరం ఆ ప్రజల, పౌరుల సౌఖ్యావహ విషయములు [illegible] ముగ్ధులుగాని వారెవరుందురు? కాళిదాసు యంకిత పరచిన ఉజ్జయినీ నగరయను రచిత్రము కాదంబరిలో బాణుడు ప్రదర్శించిన జనపంతి నగర సూర్యితావస్థ— యీ కవి సౌందర్యము సందర్శనమునకు పాప్పకొనబడు ప్యారిస్, బర్లిన్, స్విస్ సౌందర్య రాశులు మాత్రమైనను పోల్చుట కర్హములగునా? సుమారు రెండువేల యేడువందల సంవత్సరములకు పూర్వము నిర్మితమైన యీ అవంతీ నగరపు భూగర్భము నుండి బయలుపడుచున్న యనుపమిక కళాపరిపూర్ణ శకలములు, కమనీయ సౌందర్య పటిమ వస్తువులు, పురాతన పదార్థములు, ఆ విశాల రాజమార్గములు మురికి నీటి కాలువల చిహ్నములు-ఇవి యన్నియు కవితపంసుని సూచనలను ప్రత్యక్ష ప్రమాణములగ ఋజువు పరచుటకు కణకణము లందు దాగి పడియున్నవి

మెంహంజిదారో, హరప్పానగరములు యనుపమ వైచిత్ర్యములగాంచి యీనాటి మానవ సముదాయము వారు వేల యేండ్లనాటి తమ పూర్వజుల కళా నైపుణ్యము శిల్ప ప్రావీణ్యతలకై చకితమగుచున్నది ప్రపంచము మానవత్వపు వారసత్వ ప్రథమ పాఠములు నేర్చుకొనుటకు పూర్వమే భారతదేశము జాగరితక స్వర్ణయుగమునందు సుఖోన్నతి వికసనమనుభవించిన రహస్యము చరిత్రాంశము రాజనీతి పరామర్శకు చారు 'దిగ్విజయ వసంతసేవ' ప్రమాణాస్పదమై యుండెను జానియందు యోధులు, మల్లగణుల రహస్యములు చర్చింపబడినవి యతి కళపటిమగ పరకూదర మొందినది దాని చారిత్రక ప్రాముఖ్యత పరోత్తేజుగ పరిగణింప బడినది

కాస, కాళిదాసాది మహాకవులు విస్పష్ట పరచిన నగర, గ్రామముల నిర్మాణము చిత్రించిన ఉత్తమ పరిపాలన, సుసంస్కృత సంఘ స్వరూప చిత్రములు మనోహ్లాదము కలిగించు కల్పనలుగానీ, కైచిత్ర్యముల చెదజల్లు కావ్య హర్మ్యములుగానీ మమ్మానికి గాజాలవు

క్రీస్తు మొదటి శతాబ్దమునందు నీతి నిర్మాణక విమర్శకుడైన భాణాస్యుడు తన యనుమాన శేషా సంపత్తితో విశదపరచిన నగర గ్రామ నిర్మాణ విధానము, ప్రజాభ్యుదయ సువ్యవస్థ కేవలము తుంగభద్రప్త చక్రవర్తి వరకే గాక యీనాటి స్వతంత్ర భారతమునకు సహితము మార్గదర్శకములనుట నిర్వివాదాంశము ఈవాడు పరిపాలనా సౌకర్యమునకు దేశము కేంద్ర ప్రభుత్వాధీనమునందు వివిధ రాజ్యములలో, ప్రాంతములలో విభక్తమై యున్న రాష్ట్రములు భాణుడు సహితమానాడిట్టి విభజనమే దేశసౌభాగ్యమునకు పరమోపకరమని నిర్వచించెను కాని విభజన విధానమునందు మాత్రము విభేదములకలదు, ఉపయోగ పద్ధతులు సహితము వేరు వేరుగ గలవు

రాజ్యమునందు కొన్ని గ్రామములు జేలాటి పన్నులు చెల్లించక యుండుట కో జానిని - ఈనాటి పల్లెసీమోత్తర ప్రాంతములందలి పశువుల గ్రామములు మాదిరి - 'పారిశ్రమిక గ్రామము లుగ జాతడు వ్యవహరించెను యుద్ధ సమయములందు లోహధుల పైనికుల, వీర పురుషుల సహాయ మొనరించు గ్రామములు 'ఆయుధ విభాగ గ్రామము'లనబడెను ఆహార పదార్థములు, పశువులు ధాతువులు, ముడి పదార్థాలు లభించు గ్రామములు ప్రత్యేకింపబడియుండెను

ప్రభుత్వ కార్యముల నిర్వహణమునకవసరమగు మర్యాదులు సమకూర్చుచుండు గ్రామములు ప్రత్యేకింపబడియుండెను స్వరూప చిత్రములు మనోహ్లాదము కలిగించు కల్పనలుగానీ, కైచిత్ర్యముల చెదజల్లు కావ్య హర్మ్యములుగానీ మమ్మానికి గాజాలవు

ఈ ప్రకారము విభక్తమగుచుండు గ్రామముల సంరక్షణార్థము ప్రతిపది గ్రామములు నొక బలిష్ఠమగు దుర్గము నిర్మింపబడెడిది ఇది 'సంగ్రహణమ నబడుచుండెను

200 గ్రామముల శేర్పడు దుర్గము 'ఖార్వటికము నియు, 400 గ్రామములకై నిర్మింపబడు దుర్గము 'ద్రోణముఖ మనబడెడిది ఈ దురుచుచ్చు శిత్రప్రదేశమునకు పీలుకలించినట్టి లోకైక నీతికందక ముంచబడుచుండెను 'ఖార్వటికము'ను దుర్గములు కాతి గోడలు కలిగియుండెడివి 800 గ్రామములకొరకు నిర్మితమైయుండు దుర్గము 'స్థానీయము నబడెడిది,

రాజ్యమందలి ప్రతిపరిపాలనా 'అంతపాల -సమీతుకదేశము కలవు కాపలా గాయబడుచుండెను స్థానీయసంఘములకు సంఘలకు, వాణప్రస్థులకు పరిపాలనకులకు మాత్రమే ప్రవేశమనుమతి యుండెడిది, నటకులకు, నర్తకులకు గాయకులకు, బహుమానములకు, వాగ్మీలకు హాస్యగాన్రకు, భిక్షాజీవులకు ప్రవేశము నిషిద్ధమై యుండెడిది

ప్రాచీనకాలమునందు దుర్గములు మహత్వపూరితములైయుండెడివి కేవలము గ్రామములందే గాక ఇవి నగరములందుకూడ ఎంతగుణాత్మకమని నిర్మింపబడుచుండెను రాజధాని రక్షణార్థము నిర్మింపబడుదుర్గములు రహదారులు కందుల గృహాది మొదలగు విషయముల నియమములు కాటిల్యుడు చక్కగా నిర్ణయించెను

నగరములం దానాడు ప్రతి పదియింట్లమ్మ కొకబావి త్రవ్వించుట యుంచుట గౌరవప్రదముగ గణింపబడెడిది వర్తమాన కాలపు స్థానీకపరిపాలనము మాదిరే యానాడు నగరముల వ్యవస్థనిర్వహింపబడుచుండెను నగరములబాగోగుల భాగ్యాతి 'నాగరక పైనుండెడిది ప్రజల కర్తవ్య నిర్వహణ విధానము సహితము చక్కగ నిర్వచింపబడి యుండెడిది

ఆ నాడు ప్రతి 10, 20 తరగ 40 యిండ్లకొరకు నియుక్తులైయుండెడి వ్యక్తిద్వారా నిర్ణీతసంఖ్య గృహస్తుల వల్పూర్వ వివరణములు — జనసంఖ్య, ప్రజల తయస్సు, వృత్తి, నామములు మొదలగునవి—నుండెడివి ఇంతేగాక యా గృహములకు వచ్చిపోయే వ్యక్తుల వివరములు నమాత్ర ముండెడివి

ఆ కాలమునందు-ముఖ్యముగ జేనరి కాలము—యుగ్మ ప్రజల్ల సమయము, వ్యవస్థ నిర్మితమై యుండుటచే ప్రతి గృహమునందు రకనీతికుండలు, 1 గొడ్డలి, 8 కొడవండ్లు, 1 చేట 1 అంకుశము, 1 చిమట, నీరుతిత్తి 8 పొడుగాటికర్రలుంచుటయత్యవసరమై యుండెడిది విధియందొక యింటికి నిప్పంటుకొనిన విధిలోని జారందలకు నిప్పు చల్లార్చుటయందు పాల్గొనవలసి యుండెను

ప్రతి విధియందు పెత్తకుండి యుంచబడుటచే విధివారు పెత్తకెదారము జానియంటే పడవేయవలసి యుండెను తోడ్పులపై పెత్త వేయు వారు శిక్షింపబడుచుండిరి ఇంతేగాదు శ్రేణావ్యాపారకు మార్గములు నిర్లక్షములైనంతటచే కొత్తమార్గములు నవలంబించువారు శిక్షార్హులగుచుండిరి

మొత్తముపై నగరముల వ్యవస్థ ప్రభుత్వము, ప్రజల సహకారముపై చక్కగ నిర్వహింపబడుచుండెనను టకనేక ప్రబల నిదర్శనములు కానవస్తున్నవి

ప్రతి పరిపాలనా సంఘ సభ్యులు ఆ నగరపు మర్యాదులు సఫలము చేయగ గ్రామములు ప్రత్యేకింపబడియుండెనని ఈ విధముగ నగరపు పరిపాలనకు పీలుకలించినట్టి లోకైక నీతికందక ముంచబడుచుండెను 'ఖార్వటికము'ను దుర్గములు కాతి గోడలు కలిగియుండెడివి 800 గ్రామములకొరకు నిర్మితమైయుండు దుర్గము 'స్థానీయము నబడెడిది,

రాజ్యమందలి ప్రత



50,000 బాచీలు
ఉచితము
* క్రాస్‌వర్డ్సు కాదు
* లాటరీ కాదు
* జూదం కాదు
పూర్తి వివరములకు వ్రాయండి
VIJAYARAJAN WATCH Co,
89 Princess Street
P O Box 2357, Bombay 2
మంచి టీతను, కమీషనుమీద ప్రతిచోట ఏజంట్లు కావలెను
HVB

ఎకరాలు కోరుకొను
కిర్లోస్కర్
జాతి నిముత్తు

నాగలి

చెరకు మర

గింజల మర

సెంట్రిఫ్యూగల్ పంపులు
వివరములకు వ్రాయండి:
కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్
కిర్లోస్కర్ వాడి, కర్నాటక.

ఎకో హాలామంబతేడియో
డెలక్స్
ఎకో
డ్రైబ్యాటరీ రేడియో
రేడియోసెట్ విక్రయించుటకు ఎకో ఏజంట్లు కావలెను

తిరుమల తిరుపతి దేవస్థానం, బంగారు వెండి వగైరా ఏలం నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానం హుండీలో రాబడిన బంగారు వండి వగైరా వస్తువులు 1952-వ సంవత్సరం జూన్ నెల 26-వ తేదీ గురువారం పగలు 3 గంటలు మొదలు ప్రారంభించి ఆ దినమున్ను తరువాతి 12 గంటలనుండియు మద్రాసు శేషాద్రి నుభాసువంద్ర బోసు రోడ్డులో యుండు, డైమండ్ మర్చంట్సు అసోషియేషన్ హాలులో ఏలం చేయబడును గవర్నమెంటు బ్యాంకు సెలవు దినములలో ఏలం వుండదు ఏలంలో సవాలు చేయ కోరవారు ముందుగా రూ. 200/ ధరావత్తు కట్టవలయును ఏలం అయిన రెండు రోజుల లోపల సవాలు మొత్తమును చెల్లించి, లాట్లు పుచ్చుకొనవలయును అట్లు వాయిదా లోపల తీసుకొనని యెడల సదరు లాట్లను మరు ఏలం చేయించి అందుచే దేవస్థానమునకు కలిగే నష్టమును క్రమ ప్రకారము అఖరు సవాలుదారుని వద్ద వసూలు చేయబడును మిగత విషయములు తెలియకోరువారు తిరుమల తిరుపతి దేవస్థానం ఆఫీసులో వికేదనుగా తెలుసుకొనవచ్చును

(సం) సి అణ్ణారావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
17-6 52 తిరుపతి

హరిజన సంరక్షణం

(5-వ పేజీ తరువాయి)

విషయంలో ప్రభుత్వం చేస్తూవచ్చిన విశేషమైన కృషి కొంతవరకు తెలుస్తుంది

ఇక ఆరోగ్యపు యేర్పాట్లు

ఒకానొకప్పుడు అస్పృశ్యతా నివారణ అనేది ఒక ముఖ్యమైన యోగ్యమైన యెటువంటి జాడ్యాలకు ఆస్పారములు కాకుండా యుండేటట్టు చూడడమే ప్రభుత్వ లక్ష్యము ఇందు నిమిత్తమై ప్రతిఊరి హరిజనవాడలలో చక్కని మంచినీళ్ల వసతులు ఏర్పాటు చేయుట పరిశుభ్రమైన త్రోవలునిర్మించుట విరివిగా మరుగుదొడ్లను కట్టుటలు యిటువంటి మిక్కిలి అవసరమైన ఏర్పాట్లుజరుగుతున్నవి ఇందునిమిత్తం క్రిందటి సంవత్సరం ఒకలక్ష, 48 వేల రూపాయలు ప్రత్యేకించారు

అస్పృశ్యతా నివారణ నిమిత్తమున్నూ జనులందరూ ఎటువంటి ఆటంకములేకుండా దేవాలయములోకి ప్రవేశించుటకు హక్కు కలిగియుండుటకున్నూ శాసనములు మొట్ట మొదట 1947 లో ఏర్పడినవి వీనికి 1947 లో జరిగిన కొద్ది వరలతో ఈశాసనములు రెండు, మనరాజధానిలో అమలులో వుంటూవున్నవి కాని పన్నెండు, పదమూడేళ్ళకుపైగా ఈ శాసనములు అమలులో వున్నా ఇంకా కొన్ని కొన్ని ప్రదేశాలలో హరిజనులకు మన సంఘంలో తగినసౌకర్యము లభింపలేదని అప్పుడప్పుడు కనబడుతూ వుండుటమిక్కిలి శోచనీయము క్రిందటి సంవత్సరములో ఇటువంటివి 82 కేసులు ప్రభుత్వం పరిశీలించి అందు 28 కేసులలో శిక్షలు విధించడమైనది ఈశాసనములకు వ్యతిరేకముగ నడచిన వారిని విచారించి నేరమునకు తగినశిక్ష విధించుట జిల్లాఅధికారులబాధ్యత రాష్ట్రములోని హరిజన సేవాసంఘములు ప్రభుత్వోద్యోగులకు ఈవిషయంలో కొంత తోడ్పడుతున్నవి అయితే, యిటువంటి సాంఘిక విషయాల్లో ప్రభుత్వము శాసనాలెన్ని చేసినా, ఆ శాసనముల ఉద్దేశాలను చక్కగా గ్రహించి శాసనములు చక్కగా అమలు జరిపే బాధ్యత ప్రజలపై ఉన్నది భారత భాగ్యోదయమునకు పునాదివేసిన మహాత్ముడు నిర్దేశించిన అస్పృశ్యతా నివారణ మనస్సాక్షి కర్మణా అమలులో పెట్టుట అంతి ఆరాధ్యమైన ఆశయము కాదు ఈ పవిత్రవిషయమును మన నిత్యజీవితములో ఒక విధిగా యేర్పరచుకొనడంలో ఉంటే సంతుష్టి వర్ణించడానికి అలవికానిదని నేను నా అనుభవము వల్ల చెప్పగలను కొన్ని యేండ్ల క్రితమే పశ్చిమగోదావరిజిల్లా చాగల్లు ఆనంద నికేతన శ్రామములో హరిజన బాలబాలికలు మన అందరితోపాటు నివసిస్తూ, మనం ధరించే వస్త్రములే ధరిస్తూ, మన తోపాటే కండుకొని తింటూ, మనము చదివే చదువే చదువుతూ, మనవలెనే క్రీడలు సేవచేస్తూ వుండడము, నాకు ప్రత్యక్షానుభవము త్యాగమును చూపవలసి వచ్చినప్పుడు మనకంటే యెక్కువ త్యాగమును చూపుటకు వీరు పంపిద్దులై వుందురని నేను చెప్పగలను. అటువంటివారిని మన సంఘములో అన్ని తరగతులవారు తమవారుగా భావించుట విధాయకము కనుక, ప్రభుత్వ శాసనమటుండగా పౌరులందరు తమ నిత్యజీవితములో హరిజనోద్ధరణకుకంకణము కట్టుకొనివుండడము అతి ముఖ్యము.

హరిజనోద్ధరణ విషయము అందరికీ జ్ఞప్తిచరచే నిమిత్తం ప్రతినెలా 30 వ తేదీ 'హరిజన్ డే'గా భావిస్తూ వుండవలసిందని ప్రభుత్వము నిర్దేశించినది హరిజన ప్రియుడైన మహాత్ముడు,ధర్మ సంస్థాపన చేస్తూ, సత్యకొరకు తన జీవితమును త్యాగము చేసినది 30 వ తేదీ కనుక ప్రతినెల 30 యో తేదీ నాడు దేశములోని ముఖ్యంగా మూల మూలలందు ప్రభుత్వోద్యోగులే కాక జనానీకముతా నిండు భక్తితో హరిజన సంరక్షణ విషయంలో మహాత్ముని ఆశయాలను ఆదేశాలను పునశ్చరణ చేయడము అత్యావసరము

ప్రభుత్వము విధాయకముగ చేయవలసిన కృషి యింతేవున్నది చేయవలెనని నిర్మించుకొన్న విధానము జరుగుతూ వుండగా రాష్ట్రములోని ప్రతి పౌరుని సహకారము ప్రభుత్వముకోరుతున్నారు ఇది ఒక నాయకునివలన కాని, శాసనశక్తివలన కాని సాధించే విషయంకాదు అదృష్టశాలి మనకున్నత వర్గములు ఆనే వర్గములతో జన్మించి ఆ అదృష్టవశాన్నే అన్న వస్త్రములకు లోటులేకుండా ఇన్ని విధాలా భాగ్యంగావుండే పౌరులం దరూకూడా తమ యింటిపక్కన నే దురదృష్టవంతులైన పోదరులు న్నారని, వారిలో ఆనేకులు కడుపునిండా ఆహారము, ఒంటినిండా బట్ట, దలదాచుకోడానికి స్థలములేదని గుర్తెరిగి వారిస్థితి మార్చి కొంతవరకైన వారిజీవితములోకి వెలుగు తెచ్చుటకు మనపాత్ర ప్రయత్నించినపుడే, శక్తివంచనలేని ప్రభుత్వయత్నము కొంతవరకైన సిద్ధింపగలదు

మన రాజధాని పౌరులలో నూటికి 16 మందిని హరిజనులంటూ, ఇంతవరకూ యితర వర్గములకంటె వేరుగా పరిగణిస్తూ వచ్చామనము వీరందరూ కూడా మనలో ఏకమై సంఘములోని తదితర వర్గములలో సమానాదరకాశమును పొందినపుడే మన సంఘము నిజమైన మానవ సంఘమవడానికి అర్హత కలుగుతుంది

[క్రిందటివారం ఆలిండియా రేడియో మద్రాసుకేంద్రంనుంచి డాక్టర్ కృష్ణరావు గారు ప్రచారం చేసిన ప్రసంగం]

స్థిరపడిన సంబంధం

(5-వ పేజీ తరువాయి)

ఆరునెల్లవాటికి ఒకనాడు వెంకట్రామయ్యఅల్లుణ్ణిపుద్యోగంవిషయమై ప్రస్తావించాడు అంతివరకూ ఆయన పుద్యోగంగురించి గాని దేన్ని గురించిగాని వెంకటేశ్వర్లుతో పల్లెత్తుమాట అనలేదు వెంకటేశ్వర్లు తొందరేమన్నాడు "నాకేమిటి? ఈ ఆస్తంతా ఎవడుతిన్నూ? డబ్బు లేనివాడికి పుద్యోగంగాని నాకెందుకూ?' అంటూ తెలివి వెళ్లిపోకాడు ఈమాటలు వెంకట్రామయ్యగారికి ఎబ్బెట్టుగా తోచాయి అల్లుడికి ఆస్తివున్నా పుద్యోగం అంటూ వొకటి లేకపోతే మర్యాదకి భంగకరం అని ఆయన నమ్మాడు

"అల్లూకాదోయ్ పుద్యోగంపురుషుడికి లక్షణం-ముఖ్యం"

"అవునెండి-అల్లూకనే అంటారు"

"అంచాత నువ్వు ఏదో ఇంత పుద్యోగి వవుతే నాకు తృప్తి"

వెంకటేశ్వర్లు పూరుకున్నాడు అతనికి పుద్యోగం మీద లేనేలేదు ఈ ఆరునెల్లూ పొడుకోవటం, పూర మ్మట తిరగటం, భార్యతో కబుర్లు చెప్పటం మాత్రం చేస్తున్నాడు వెంకట్రామయ్య తనకి తెలిసివున్న వాళ్లందర్నీ తన అల్లుడికి పుద్యోగం వేయించమని ప్రాధేయపడ్డాడు కొన్ని కొన్ని వెంకటేశ్వర్ల చేతే అర్జీలు పెట్టించాడు ఐతే వెంకటేశ్వర్లు వాటిని పోస్టుచెయ్యక చించేయటం చేశాడు పుద్యోగం వొస్తుందేమో నని ఆయన ఆశగాఘాస్తే, నిరాశ కలిగేది

"ఏం పుద్యోగమండీ! పెద్ద పెద్ద వాళ్లకే దొరకటంలేదు ఇన్ని అర్జీలు పెట్టాం-మీరూ ఎంతో శ్రమపడ్డారు వొక్క పుద్యోగం వొచ్చిందా?-నా స్నేహితులు లక్షమంది విద్యావంతులయి పుద్యోగాలు దొరక్క బాధపడటం స్వయంగా నేను ఎరుగుదును ఇవన్నీ ఈ పుద్యోగాలు మట్టుకు ఏం తిన్నగా ఏడుస్తున్నై గనుక? ఇవాళ తేరినవాడు 'హూస్టింగ్ ఆర్డర్స్' ఏ క్షణాన వొచ్చి పడతాయేమోనని సగం చెంగతో వుంటున్నాడు ఈ వెధవ పుద్యోగాలు చెయ్యటం నాకు చిన్నతనం!" అన్నాడు వెంకటేశ్వర్లు తోణక్కుండా వెంకట్రామయ్యగారికి ఇట్లాంటి మాటలు అసలు పడవు ఆయన అల్లుడు పుద్యోగం చెయ్యక ఇంట్లో కూచుని పాడుకోవటం ఏడిసినట్టు కనిపించింది పెళ్లాంతో వెధవకబుర్లు కొట్టటం 'పోదిగాడి' కింద కనపడ్డాడు ఇవాళ పోతే పూరమ్మట 'పోరంబో' పుమల్లే తిరగటం అసలు కిట్టలేదు తన ఇంట్లో కూచుని అల్లుడు ఈ 'పాడుపస్లు' చెయ్యటంచూసి వెంకట్రామయ్యగారి ఆత్మ ఎంతో విచారించింది తనకి అల్లుడైన పేరు ప్రఖ్యాతులు తేస్తాడేమోనని భావించాడు. మంచి వాడూ చెప్పినట్టు వింటాడనీ అనుకున్నాడు ఇన్ని రోజుల్లోనూ వెంకట్రామయ్యగారు వెంకటేశ్వర్లి వ్యభిచారాన్ని తుట్టుంగా తెలుసుకున్నాడు కాబట్టి గట్టిగా ఏమన్నా అంటే వొదిలి పారిపోతాడేమోనని భయంవేసి వూరుకున్నాడు కాని అల్లుణ్ణిదారికి తీసుకురావాలనే గట్టిపట్టుదల వున్నది ఈ పరిస్థితిలో వెంకట్రామయ్య చిక్కుపడ్డాడు కామేశ్వరమ్మగారు ఆసలే ఇద పుతున్నది రోజురోజుకి అల్లుడి ప్రవర్తన ఆవిడకి వెగటుగా తోస్తున్నది ఈమధ్య వెంకటేశ్వర్లు సిగరెట్లు కాల్చటం కూడా ప్రారంభించాడు

మరి రెండునెల్లకి వెంకటేశ్వర్లు పల్లెటూరుపోయి వాలుగు రోజులుండి వొచ్చాడు వొచ్చినప్పుడు డబ్బు తెచ్చాడు "క్రిందటి సంవత్సరం రైతు వాడివ్వాలిగా అదే తీసుకొచ్చాను" అన్నాడు వెంకట్రామయ్య గారితో హనుమంతరావుగారు ఇప్పుడే ప్రాంతంలోనే లేదు, అంచేత వెంకటేశ్వర్లుని అడిగవాడు లేకపోయినాడు ఇప్పుడు వల్లి చేసిన పనేమిటంటే భూమి తనఖాపెట్టాడు మామగారికి తల్లికి ఏమీ తెలీదు ఆవిడ ఇక్కడికి అక్కడికి తిరుగుతూ కాలం వెళ్లబుచ్చేది భూమిపెట్టి రెండువేల రూపాయలూ వడ్డీకి ఇచ్చేట్టు పత్రం రాసి ఇచ్చాడు

వెంకట్రామయ్యగారు రెండువేల రూపాయలూ చూడలేదు రెండువందలు మాత్రం చూసి సరే అనుకున్నారు

వెంకటేశ్వర్లు అప్పెందుకు చేశాడంటే ఖర్చుకి చాలటంలేదు వొకటి రెండోదీ ముఖ్యమయిందీ ఈమధ్య అతను మదరాసు వెళ్ళటానికి నిశ్చయించాడు! తండ్రి బతికివున్న రోజుల్లో మద్రాసులో ఆయన వొక ఇల్లు కొన్నాడు అది కేవలం అద్దెకిఇచ్చేందుకు! వెంకటేశ్వర్లు ఇప్పుడు దాన్ని కాఫీ హోటలుకి కిచ్చాడు ప్రతినెలా ఎనభైరూపాయలు మనియార్డరుమాత్రం అందుకుంటున్నాడు

సినిమాల్లో వేషం వెయ్యాలనే పట్టుదల వెంకటేశ్వర్లి కెట్లా వొచ్చిందో ఈమధ్య అదివరకు నాటకాలలో వేద్దామనుకు నేవాడు మంచిరోజు చూసి మామగారికి చెప్పి మద్రాసు బయిల్దేరాడు ఐతే మద్రాసు వస్తున్నట్టుమాత్రం చెప్పలేదు

"మీరు చెప్పినట్టు పుద్యోగం చెయ్యకపోతే నాకు ఏం తోచటంలేదు ఈ ఇంట్లో కూచోవటం అంతకన్నా బాగులేదు ఇక్కడ పుద్యోగాలు వూడిపడవు అంచాత ఎక్కడన్నా పుద్యోగం సంపాదించి వుత్తరం రాస్తాను ఎక్కడికి వెళ్లాలో నాకు తెలీదు ఐతే వల్లినవెంటనే ఏదో రాస్తాను" అనేసి గైలెక్కాడు

అల్లుడు వెళ్ళిపోయాడు కాని కొంత కాలానికి వెంకటేశ్వర్లు మామగారికి ఒక ఉత్తరం వ్రాశాడు అదన్నా తిన్నగా లేదు కాకొక కంపెనీలో అసిస్టెంటు మేనేజరుగా పనిచేస్తానని వ్రాశాడు అంతే దాంట్లో ఎడ్రెసుకూడా ఇవ్వలేదు ఈ కార్డు అందర్నీ చికాకుత్రొక్కించింది వెంకట్రామయ్యగారు మద్రాసువల్లి సంగతి సందర్భాలు చూస్తానన్నాడు కాని కామేశ్వరమ్మే వొద్దంది!

వెంకటేశ్వర్లు సినిమాల్లోకెళ్లి పేరు మార్చాడు-'వేళ్ళ' అని

మరివొక సెలరోజుల్లో వెంకటేశ్వర్లు వొస్తున్నట్టూ స్టేషనుకి మామగారిని తప్పక రమ్మన్నట్టూ 'టెలిగ్రాం' కొట్టాడు ఆమధ్యాహ్నం కార్డూ-ఇప్పుడిదీ అంతే-మరి మధ్యని ఏవుత్తరమ్ముక్కా లేదు!

వెంకటేశ్వరు వొస్తున్నాడం టే అందరికీ సంతోషంగానే వుంది అవాళ పార్వతి తలంటు పోసుకుని తెలని చీరకట్టి అందంగా తయారయింది అరగంట ముందుగానే వెంకట్రామయ్యగారు మెయిలుకోసం బయల్దేరారు

వెంకటేశ్వర్లుసినిమాల్లో కేరాక్టరొక సినిమానటినే చేసుకుని హాయిగా వుండామనే ఆలోచన తట్టక, తన భార్య మీదికి మనసు పోవటం మంచి విషయం

మెయిలు ఆగినాక వెంకట్రామయ్యగారు మూడో క్లాసులన్నీ వెదికాడు ఎక్కడా వెంకటేశ్వర్లులేదు "దగాకోరు వెధవ పిల్లి ఎవడు నమ్మమన్నాడు" అనుకున్నాడు వెంకటేశ్వర్లు మాటలో రెండో తరగతిలోంచి దిగాడు మనిషి పూర్తిగా మారాడు క్రాపింగు తీర్చి, పెళిలెలు తిరిగేట్టు దిద్దాడు మీసంలేదు మనిషికి కొంతలావూ పొడుగూ వొచ్చినట్టయినై మామగారికోసం చూశాడు 'ఆయనరాలేదు పరే' అనుకున్నాడు కాస్సేపటికి వెంకట్రామయ్యగారు వల్లిపోతూ వుండటం వెంకటేశ్వర్లు గుర్తించి మామగారిని తేక వేశాడు వెంకట్రామయ్యగారికి ఈ గొంతు పరిచయమయి నట్టుందేకాని మనిషి లేనట్టుంది తనని కాదేమో అనుకున్నాడు కాని వెంకటేశ్వర్లు పేరు పెట్టి కూడా పిలిచాడు

"నేను వెంకటేశ్వర్లుని-మీ"

"ఏమిటోయ్ వెంకటేశ్వర్లవా!" వెంకట్రామయ్యగారు తన కళ్లకి భ్రమం కలిగినట్టు చూశాడు ఆయన నమ్మటానికి వెంకటేశ్వర్లు తగిన ఆస్పాదాన్ని ఇవ్వలేదు మనిషిని పూర్తిగా పరిశీలించాడు వేషం చాలా గొప్పది! ఎడమచేతిలో సిగరెట్టుతీస్తూ అగ్గిపెట్టే వున్నాయ్ కుడిచేతిలో సిగరెట్టువుంది. వొక పెద్ద తోలుపెట్టె హోల్డాలూ పక్కనే వున్నయ్ ఈ సమయంలో వెంకటేశ్వర్లని 'నువ్వు' అనటానికి ఆయనకి నోరురాలేదు 'ఏమండీ' అనటానికి అసలు రాలేదు అసలాయనికి తోచలేదు వెంకటేశ్వర్లే సామాన్లు కూలీనెత్తి కెక్కించి మామగారితో ఇంటికి బయల్దేరాడు దార్లో వెంకటేశ్వర్ల కబుర్లువిని ఆయన అమితాశ్చర్యం పొందారు వెంకటేశ్వర్లు ఎంత సంస్కారంగల వాడయ్యాడు? విజ్ఞానం ఎంతవున్నట్టు మాట్లాడుతున్నాడు! "మరి ఆ మధ్య ఏదో కంపెనీలోమానేజర్నన్నావే" అన్నాడాయన

"అన్నాను కాని, ఇది లభించింది"

వెంకట్రామయ్య అల్లుణ్ణిచూసి మురిసిపోయాడు ఇట్లాంటి అల్లుణ్ణి పొందినందుకు తను ఎంతో పుణ్యం చేసుకుని వుంటానుకున్నాడు

అల్లాడొస్తున్నాడంటే సంతోషం కలగలేదుకాని కామేశ్వరమ్మకి అల్లుడుగారాగానే ఇంట్లో కాలన్నా పెట్టకుండా మెహం కాలుద్దామనుకుంది ఐతే ఆమెకు వీలు చిక్కలేదు? వెంకటేశ్వర్లు గుమ్మం ఎక్కుతూండగానే ఆవిడ అనుకున్నదంతా తారుమారఇంది 'వెంకటేశ్వర్లేనా' అనుకుని, ఆవేషంచూసి, ఆశ్చర్యపడి అసవలసినమాటలు మరిచిపోయి "ఎన్నాళ్లకొచ్చావోయ్!" అన్నది సంతోషంతో, వెంకటేశ్వర్లు నవ్వాడు ఆతనికి ఇంటికి రాగానే పార్వతి కనబడలేదు

"ఏదీ పార్వతి? అన్నాడు

లోపల్నుంచి పార్వతి రంభల్లే వొచ్చింది తలంటుపోసుకున్నజుట్టు వుంగరాలకి ముల్లీ తిరుగుతూ గాలిలో వూగుతూనడుంని జాటుతోంది తెల్లటి చీర చీరెమధ్య గులాబిరంగు జాకెట్టు, ఆ జాకెట్టుకి పైన తెల్లటి మెహం, మెహంమధ్య తాంబూలపు ఎర్రటి పెదవులమీద చిరునవ్వూ - చేతిని బంగారుగాజులూ పెడలోనే శ్లోకు చూసి వెంకటేశ్వర్లు మూర్ఛపోయాడు! కోటమ్మటమాట రావటం కష్టమయింది 'తన పార్వతేనా' అనుకున్నాడు

మూడురోజులు పోయిన తర్వాత వెంకటేశ్వర్ల కాకినిని తల్లీ హనుమంతరావూ వొచ్చారు "నేనింకపోవాలి అన్నాడు వెంకటేశ్వర్లు మూడోరోజు సాయంత్రం

"ఏం?" వెంకట్రామయ్యగారికి 'అదే మిట నిపించింది

"ఔను వెళ్లాలి నాకు మరి పని లేదూ? నాభార్యని తీసుకుపోవటానికి వొచ్చాను సెలవుకూడా లేదు అన్నట్టు మీరు కూడా అక్కడికే వొచ్చేసెయ్యాలి!"

"అదేమిటోయ్? ఇంతలో ఏం కొంప మునిగిపోయింది?"

నీకు మళ్లీ 'వున్నట్టుండి వొక్కసారి వొచ్చేయటం మాటలా? ఇక్కడి పరిస్థితులూ?' అన్నాడు హనుమంతరావుగారు

"ఐతే వొకసారి రండి కొన్నాళ్లున్నాక వొద్దురుగాని - " వెంకటేశ్వర్లు మాటమీద అంతకూ అనుకున్నాడు బయల్దేరారు

సెంట్రల్ స్టేషన్‌లో దిగగానే టాక్సీ మాట్లాడి ఎక్కించాడు కామేశ్వరమ్మగారు జన్మలో కారు ఎక్కలేదు అల్లుడు ఈలోటు తీర్చటం ఆమెకి ఏమనాలో నోరు పలకలేదు

టాక్సీ ఆగినాక దిగారు చిన్న గేటూ, ఇటూ అటూ పూలమొక్కలూ-లోపల చక్కని బంగాళాలాంటి ఇల్లూ వెంకటేశ్వర్లు ఆ ఇంట్లోకి దారితీశాడు లోపల దేవేంద్ర భవనంలాగావున్నది సోఫాలూ కుర్చీలూ అద్దాలూ బీరువాలతో చాలా 'హాల్' వుంది వెంకట్రామయ్యగారుగాని కామేశ్వరమ్మగారు గాని, హనుమంతరావుగారుగాని ఎవ్వరూ ఏమాటా అనలేకపోయినారు

ఆ మధ్యాన్నం కమ్మటి భోజనం రుచి చూశాక అందరూ సోఫాల్లో కూచున్నారు గది నిండా సెంటు వాసనా అగరొత్తులపొగా అలుముకుని ఘుమ్మంటున్నాయి

"వెంకటేశ్వర్లు ఇంతవాడవుతాడని అనుకోలేదు ఇదంతా అత్తవారిభిక్ష!" అన్నాడు హనుమంతరావుగారు వెంకటేశ్వర్ల నవ్వాడు

తాంబూలాలు నములుతూ అందరూ కబుర్లుచెంపటం మొదలెట్టారు

"ఈనాటికి ఈ సంబంధం ఇట్లాస్థిరపడ్డది" అన్నాడు వెంకట్రామయ్య

"వెంకటేశ్వర్లు ఇంతవాడవుతాడని మనం కలగన్నామా? అన్నది అతని తల్లి

"మూతాకే-ఈ సంబంధం వొద్దని కొట్టిపారేశావ్! నేను కుదిర్చిన సంబంధం చూశారు ఎట్లాంటిదో-దానికి మరి తిరుగంటూ వుండదు!" అన్నాడు వెంకట్రామయ్య భార్యతో

"దేనికన్నా సమయం రావాలండీ ఇంతకీ పార్వతి అదృష్టవంతురాలు!" అన్నది నవ్వుతూ కామేశ్వరమ్మగారు

ఐతే, అక్కడ పార్వతిగాని, వెంకటేశ్వర్లుగాని లేనేలేరు-వాళ్లు ఎప్పుడో అక్కణ్ణుంచి కదిలిపోయారు!

దక్షిణ రైల్వే

పెండరు నోటీసు

రేణిగుంటలో రైల్వేవారి కాకాహార ఫలహారశాలకు 1-8-1952 తేదీ నుండి ఒక సంవత్సరమువరకు పాలు, సప్లయి చేయుటకు ముఖ్యముగ స్థానిక డీలర్లనుండి పెండర్లు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు దక్షిణ రైల్వే, మద్రాసు-8 వారిచే కోరబడుచున్నవి

ప్రతి రోజు సుమారు 3వ మదరాసు పళ్ళు (సూపర్ఫైనుయిదు మద్రాసు పళ్లు మాత్రమే) పాలు కొనవలసియుండును ఫలహారశాలవద్ద ఉచితముగా డెలివరీ చేయవలెను

పెండర్లు నిర్ణీతఫారములో దాఖలు చేయవలెను ఈ ఫారము ఖరీదు రు 5/- లు (అయిదు రూపాయలు మాత్రమే) సదరుసొమ్ము మద్రాసు-8 పార్కు టౌనులోని యీ రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియరుకు, ఎందుకుగాను సొమ్ము పంపబడినదీ తెల్పుచు, మణియార్డరు ద్వారా గాని బుద్ధునగాని చెల్లించవలెను పెండరు ఫారములు ఒకరిని మరియొకరు మార్చుకొనరూడదు వాటి ఖరీదు వాపసు చేయబడదు

ఆఫరు ది 15-8-52 వరకు ఆలేదీన సవా అంగీకరింపదగు పట్లు తెరచి యరుచబడును

పే-మాస్టర్ అండ్ కాషియరుకు సొమ్ము చేరినతరువాత సప్లయికి సంబంధించిన విషయము నిబంధనలతో సహా పెండరు ఫారము, రాబడిపన్ను చెల్లుబడి సర్టిఫికెటు ఫారము, ప్రశ్నావళి, అగ్రిమెంటు ఫారము పంపబడును పెండరుదారు నిర్ణీతమైన ప్రోఫార్మా ఒరిజినలులో రాబడిపన్ను చెల్లుబడి సర్టిఫికెటును, సక్రమముగ జవాబులు వ్రాసిన ప్రశ్నావళిని కూడ పెండరు ఫారములో చేర్చి పంపవలెను

15-7-52 తేది సాయంత్రం 3 గంటల తరువాత పెండరు ఫారములు జారీ చేయబడవు

పెండరు 1-8 బయాసారు 200/-లు (రెండువందల రూపాయలు మాత్రమే) పే-మాస్టర్ అండ్ కాషియరు మద్రాసు 15-7-52 తేది లోపున చెల్లింపవలెను పెండర్లు నీలు వేసినకవర్లలో పెండర్లమీద "రేణిగుంటలో కాకాహార ఫలహారశాలకు పాలు, సప్లయి చేయుటకు పెండరు' అని వ్రాసి, 15-7-52 తేది సాయంత్రము 3 గంటలలోపున పంపవలెను

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
మద్రాసు-8 18-6-52

ప్రకటన

రాజమండ్రి (తూ గోదావరి జిల్లా) లో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ మంచిరాజు చంద్రశేఖరంగారి సోదరి శ్రీ వెంకట రాజారావుగారిని 20-6-1952 నుండి నియమించడమైనది

* * *

ఒంగోలు (గుంటూరుజిల్లా) లో మా ఆంధ్రదైనిక, సచిత్ర వార భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ పద్మనాభుని పార్థసారథిగారి స్థానే శ్రీ త్రోవకంటి రాజ్యలక్ష్మిగారిని 17-6 1952 నుండి నియమించడమైనది

మేనేజరు, ఆంధ్రపత్రిక.

హెచ్చరిక
మాచే తయారు చేయబడని బి మధనములు, మా లేబిల్సును పోలిన లేబిల్సుతో విక్రయింపబడుతున్నట్లు మా దృష్టికు తీసికొని రాబడినది మాకు త్యాగరాయనగర్‌లో గల ఏజెన్సీ 1952 ఫిబ్రవరిలో దొంగిలించబడినది. సిటీలో మరెక్కడ మాకు బ్రాంచీలు గాని యేజెన్సీలు గానిలేవు కాబట్టి మాచే తయారు చేయబడిన ఔషధములు కోరువారు మా హెడ్ ఆఫీసునుండి పొందవలసినదిగా కోరుచున్నాము
అయుర్వేదాచార్య యం మాధవ మేనన్ B.A.M.S.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్స్
107-108, బ్రాడ్వే
మద్రాసు-1
ఫోన్ 4116

3కి అర్ధరూయిచ్చిన ఉచితముగా ఒక గడియారము!
శ్రేష్ఠమైన లివర్ గడియారములు స్విస్ తయారు కంసంలు పూచీ ఇంత తక్కువ ధరలో యెప్పుడు విక్రయించలేదు కొద్ది స్టాకే గలదు
ఉచితము యే మూడు గడియారములకైనా అరడు వ పిన ఒక చేతి గడియారం మన్నూ; యే 3 గడియారములకైనా ఒక గోల్డ్ ప్లేటెడ్ కంకణమున్ను ఒక గడియారమునకు సిల్వర్ పనూల్ పై పెట్టా కంకణమున్ను పెట్టి పెట్టి కేసున్ను అందమైన పాత్రవు ప్రతి గడియారమునకున్ను ఉచితము

నెం 1 సైజ్ 6¾"
15 జాం ఎల్ బ్యాక్ కేసు 38
15 జాం రోలుగోల్డు 40
నెం 2 సైజ్ 6¾"
15 జాం ఎల్ బ్యాక్ 38
15 జాం రోలుగోల్డు 40
నెం 3 సైజ్ 10½" వాటర్ ప్రూఫ్
15 జాం క్రోమ్ సిల్ బ్యాక్ 48
15 జాం క్రోమ్ సన్‌రియర్ 52
17 జాం క్రోమ్ స్టీల్ బ్యాక్ 55
నెం 4 సైజ్ 8¾"
5 జాం రోలుగోల్డు 32
15 జాం క్రోమ్ ఎల్ బ్యాక్ 38
15 జాం రోలుగోల్డు 40
నెం 5 సైజ్ 10½"
15 సైజ్ క్రోమ్ కేసు 19
5 జాం యురాల్ రోలుగోల్డు 25
15 జాం క్రోమ్ సిల్ బ్యాక్ 38
15 జాం రోలుగోల్డు 40
అంగ్లీష్ లాంగ్ సైజ్ ఎస్ 19
ఇంగ్లీష్ " మధ్యరియర్ కేసు 21
రైల్వే రెగులేటర్ మేలుగడియారము 13
Poineer Watch Co. Post Box No 11428 Calcutta 6

Sparkling Teeth & Healthy Gums
నీమ్ టూత్ పేస్టు వాడి తళతళలాడే దంతాలను, ఆరోగ్యకరమై దృఢమైన చిగుళ్ళను నిశ్చయంగా పొందండి ఆరోగ్య సూత్రములమీదను ఆధునిక శాస్త్ర సూత్రములమీదను తయారుచేయబడింది, పేపుల్లదొక్క విషహర, దుర్గంధ హరగుణములు కలిగినది

A Calcutta Chemical Product
మద్రాసు ఆఫీసు 5/149, బ్రాడ్వే, మద్రాసు

సర్ జీవన్ శిలాజిత్ లేహ్యము
శిలాజిత్ హిమాలయా పర్వతమునుంచి తీసి చైతన్యముగల అపూర్వ మూలికలనుంచి తయారుచేసిన లేహ్యము వాయువు వాతము పుష్టము పిత్తము పీటనివిటికిని గుణము విచ్చు లేహ్యము విద్యార్థులకు జ్ఞాపకశక్తియు హెచ్చును శుక్రవులకు దేహపుష్టి కలుగచేయును స్త్రీలకు కలుగునటువంటి సర్వ వ్యాధులను నివారించును
44 దినములకు డబ్బా 1 కు రు 5 4 0 22 దినములకు డబ్బా 1 కు రు 3-4-0
పోస్టేజి ఉచితము
నీలగిరి డిపో, 151, బియ్యంపేట చార్ - వెంకటూరు సిటీ
అల్పధరపైన నీలగిరి తైలమును నీలగిరి డిపోయందు అడగండి

శతమూలి కాది లేహ్యము
40 తు - రు. 18-0-0
లోహపాత్రకసింఘారములో, 5 భస్మాలతో తయారుచేయబడినది
ఈ లేహ్యము స్త్రీపురుషాదుల సమస్త ముఖవ్యాధులవలన కలుగు బాధలు శరీరమున బయలుదేరు పొడలు మచ్చలు; 20 మేహములను; 18 తిమ్మిరులను తీ యుతుకూల కుసుమలు నష్టసంతానము మాన్పి దక్కని సంతానము కలుగజేయును
శ్రీ భుజంగరాజ్యౌషధశ